


# నవభూమి పాలమూరు

అనుబంధం

29 మార్చి ,2025 శనివారం పేజీలు:2

www.epaper.navabhoomi.in


## పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సలహాలు,

# సూచనలు అందించాలి

- ఓటరు జాబితా సవరణపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్
- రాష్ట్ర ఎన్నికల సీఈవో సుదర్శన్ రెడ్డి
- ప్రతి ఒక్కరికి తమ విధులు గురించి పూర్తిగా తెలిసి ఉండాలి
- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి








**వనపర్తి మార్చి 28(నవభూమి ప్రతినిధి):** రాష్ట్రంలో పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సలహాలు, సూచనలు అందించాలని రాష్ట్ర ఎన్నికల సీఈవో సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం, హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల సీఈవో సుదర్శన్ రెడ్డి చట్టాల అమలు, శాంతి భద్రతలు, ఓటరు జాబితా సవరణపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ నేపథ్యంలో జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వీసీకి హాజరయ్యారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ గతంలో నిర్వహించిన ఎన్నికల కంటే మెరుగ్గా రానున్న రోజుల్లో ఎన్నికలు నిర్వహించేందుకు, అన్ని వర్గాలకు చెందిన ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు వినూత్న కార్యక్రమాల అమలుకు, పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి మార్గదర్శకాలపై సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరికి తమ విధులు గురించి పూర్తిగా తెలిసి ఉండాలన్నారు. సజావుగా శాంతి భద్రతల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు చేపట్టాల్సిన చర్యల గురించి సలహాలు అందించాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ రానున్న రోజులలో ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు, ఓటింగ్ శాతాన్ని మరింత పెంచేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ సమావేశంలో సి సెక్షన్ సూపర్డెంట్ కిషన్, ఇతర ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అలంకార ప్రాయంగా డంపింగ్ యార్డ్

# చెత్తను కాల్చేస్తున్న సిబ్బంది





## బిఆర్ఎస్ నాయకులు

# బిజెపి పార్టీలో చేరిక

- వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ,రాష్ట్ర నాయకులు,ఎస్. వెంకట్ రెడ్డి,బి.శ్రీశైలం,చిత్తారి ప్రభాకర్



**వనపర్తి మార్చి 28(నవభూమి ప్రతినిధి):** వనపర్తి బిజెపి పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో పట్టణ అధ్యక్షులు ఏ.రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో 19వ వార్డు నుండి మున్సిపల్ టిఆర్ఎస్ బీసీ సెల్ వెంకట్ బిఆర్ ఎస్ కార్యకర్తలకు వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ, రాష్ట్ర నాయకులు, ఎస్. వెంకట్ రెడ్డి, బి.శ్రీశైలం, చిత్తారి ప్రభాకర్ బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేసి పోలీసుల లాఠీ దెబ్బలు తిని పలు కేసులలో కోర్టుల చుట్టూ తిరిగిన మున్సిపల్ బీసీ సెల్ అధ్యక్షులు పుష్పక్ యాదవ్ కుటుంబ వారసత్వ పార్టీకి రాజీనామా చేసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనపట్ల ఆకర్షితులై పెద్ద ఎత్తున వారి అనుచరులతో బిజెపి పార్టీలో చేరడం మున్సిపాలిటీలో బిజెపికి మద్దతు పెరిగిందని పార్టీ నియమావళికి అనుగుణంగా పార్టీ విస్తరణకు కృషి చేస్తే సామాన్య కార్యకర్త కూడా రాష్ట్ర అధ్యక్షుడు అయిన చరిత్ర బిజెపి పార్టీకే సొంతమని, కష్టపడి పనిచేస్తే పుష్పక్ యాదవ్ భవిష్యత్తు పార్టీ నిర్ణయిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన అనంతరం పుష్పక్ యాదవ్ మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో టిఆర్ఎస్ పార్టీలో ఆమరణ నిరాహార దీక్షలు, ధర్నాలు రాస్తారోకోలు, సడక్ బంద్, మానవహారాలు వంటావార్పు తదితర కార్యక్రమాలలో పాల్గొని పోలీసులు కేసులు పెట్టి జైలుకు పంపిన బెదరకుండా అహర్నిశలు శ్రమించి పార్టీ విస్తరణకు తోడ్పడితే పార్టీ నాయకత్వం కష్టపడిన నాయకులను గుర్తించకుండా పార్టీలు మార్చే వారిని ప్రజా ప్రతినిధులుగా అగ్రపీఠం వేస్తూ అవమానించిన తరుణంలో, సబ్ కాసాత్ సబ్కా వికాస్ నినాదంతో దేశాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనకు ఆకర్షితుడై 19వ వార్డు నుండి పెద్ద ఎత్తున ఎవరి బలవంతం లేకుండా స్వచ్ఛందంగా బిజెపి పార్టీలో చేరడం జరిగిందని, రాబోయే మున్సిపల్ ఎన్నికలలో పాత, కొత్త నాయకుల పరస్పర సహకారంతో వనపర్తి మున్సిపాలిటీపై బిజెపి జెండా ఎగరవేసే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి.శ్రీశైలం, ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్, కోశాధికారి బాసెట్టి శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి గజరాజుల తిరుమలేష్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి, పట్టణ ప్రధాన కార్యదర్శి నవీన్ చారి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి పండగలు ప్రతీకలు



# కలెక్టరేట్‌లో నూతన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఏర్పాటు చేయడం అభినందనీయం

**ఈ అవకాశాన్ని ఉద్యోగులు వినియోగించుకోవాలి**

**బ్యాంక్ సిబ్బంది సమయ పాలన పాటిస్తూ మెరుగైన సేవలు అందించాలి**

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి మార్చి 28(నవభూమి ప్రతినిధి):** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడిఓసీ)లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. కలెక్టరేట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ ను శుక్రవారం కలెక్టర్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ సత్యనారాయణతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ బ్యాంక్ ద్వారా ప్రతి రోజు నగదు, డిజిటల్ లావాదేవీలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉద్యోగులు వినియోగించుకోవాలని తెలిపారు. బ్యాంక్ సిబ్బంది సమయ పాలన పాటిస్తూ మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో భాను ప్రకాష్, డిపిఆర్ఓ సీతారాం, ఎల్ డి ఎం కౌశల్ కిషోర్ పాండే, ఏ ఎల్ డి ఎం సాయి, బ్రాంచ్ మేనేజర్ సతీష్, ఇతర బ్యాంక్ అధికారులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అలంకార ప్రాయంగా డంపింగ్ యార్డ్ చెత్తను కాల్చేచేస్తున్న సిబ్బంది

**నిర్లక్ష్యం వహిస్తున్న సంబంధిత అధికారులు**



**కల్వకుర్తి,మార్చ్ 28,నవభూమి .** (కుంబర్తి రామకృష్ణ):-ప్రజల ఆరోగ్యంతో పాటు పంచాయితీలకు అదనపు ఆదాయం సమకూర్చాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ ని అలంకార ప్రాయంగా దర్శనమిస్తున్నాయి. నిర్వాహకులు గాలికి వదిలి వేయడంతో అవి నిరుపయోగంగా మారాయి. దీంతో ప్రజాధనం వృధాగా మారింది. గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించి కంపోస్ట్ ఎరువు తయారు చేయాల్సి ఉండగా ఎక్కడ కూడా అమలు కావడం లేదు. నిధులు లేక పారిశుద్ధ్య కార్మికుల కొరతతో లక్ష్యం నెరవేయడం లేదు. ఒక్క షెడ్డు నిర్మాణానికి రూ “2.50 లక్షలు ఖర్చు చేశారు. పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ లోపంతో ఈ పథకం నీరుగారిపోయింది. సేంద్రియ ఎరువు తయారు చేయడం కోసం గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులు నిరుపయోగంగా మారాయి.చెత్తను కాల్చేచేస్తున్న సిబ్బంది పర్యవేక్షణ ఎక్కడ..? కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం కింద తడి పొడి చెత్తను వేరు చేసి సేంద్రియ ఎరువును తయారు చేయాలి. ఇలా తయారు చేసిన ఎరువులను రైతులకు విక్రయించి గ్రామపంచాయతీకి ఆదాయాన్ని సమకూర్చుకోవాలి.కానీ అధికారుల పర్యవేక్షణ లోపంతో ఇది నీరు గారుతుంది. చెత్త సేకరణ వరకే సక్రమంగా సాగుతుండగా దానిని వేరు చేసి వ్యర్థాలను ఎరువుగా తయారు చేసే కార్యక్రమాన్ని చేపట్టడం లేదు.ఇండ్ల నుంచి సేకరించిన చెత్తను ట్రాక్టర్ ద్వారా తీసుకోవడం డంపింగ్ యార్డ్ లో డంప్ చేస్తున్నారు. తడి పొడి చెత్తని వేరు చేయకుండా కాల్చేస్తున్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఇదేవిధంగా కొనసాగుతుంది. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం పూర్తిస్థాయిలో విఫలం అవ్వడానికి కారణం గ్రామ పంచాయతీలో సిబ్బంది కొరత సిబ్బంది తక్కువగా ఉండడంతో పంచాయతీ కార్యదర్శులపై పని భారం ఎక్కువగా పడుతుంది. ముఖ్యంగా చాలా చోట్ల నీటి వసతే లేదు. ఈ సమస్యల పరిష్కారానికి ఉన్నత అధికారులు చొరవ చూపి చర్యలు చేపడితే ప్రభుత్వం అనుకున్న లక్ష్యంనికి అనుగుణంగా చేరుకుంటుంది.చరవాణి ద్వారా వివరణ అడగగా కల్వకుర్తి ఎం పి ఓ సునీత స్పందిస్తూ, కల్వకుర్తి మండలంలో ప్రతి గ్రామ కార్యదర్శి ప్రతి డంపింగ్ యాడ్ లో తడి,పొడి చెత్త వేరు చేసే విధంగా సర్కులర్ జారీ చేస్తామని, తెలియజేశారు.సార్ వివరణ మ్యాటర్ న్యూస్ లోనే సపరేట్గా వేయండి

# మతసామరస్యానికి పండగలు ప్రతీకలు

**పెబ్బేరు ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**మతసామరస్యానికి పండుగలు ప్రతీకలుగా మిగులుతాయి**

**వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**

**వనపర్తి మార్చి 28(నవభూమి ప్రతినిధి):** మతసామరస్యానికి పండుగలు ప్రతీకలుగా మిగులుతాయని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ తరఫున పెబ్బేరు మండల కేంద్రంలోని మసీదుల, ప్రభుత్వం తరఫున సహారా ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే పండ్లను తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. హిందూ ముస్లిం తేడా లేకుండా ఇలాంటి పండుగలు కలిసి జరుపుకోవడం ఐక్యతకు నాందిగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.









# వెల్టూర్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే



**వనపర్తి మార్చి 28(నవభూమి ప్రతినిధి):** పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలోని మసీదులో శుక్రవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి, ఉపవాస దీక్ష విరమించ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బాలనాగయ్య, మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, డి.రమేష్, డీలర్ విజయకుమార్, ఉప్పరి రామచంద్రయ్య, పట్నం సత్యన్న, గుండెల ఆంజనేయులు, పి. మల్లికార్జున్,జి ఎల్. మహేశ్వర్ రెడ్డి, కావలి రాజు, దిండు వివేక్ సాగర్, డీలర్ శ్రీను, దిండు వివేక్ సాగర్, గ్రామ వడ్డెర సంఘము అధ్యక్షుడు వడ్డె శేఖర్, చంద్ర శేఖర్ రెడ్డి, కుమ్మరి కొండన్న, ముస్లిం సోదరులు హఫీస్ సాబు, రుక్మద్దిన్, లాలు, బంగిస, షాపుద్దీన్, ఎండీ.నజ్జు తదితరులు పాల్గొన్నారు.

**వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



